# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకొన్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు
- సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



ఇల్లంతకుంట: కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, నవంబర్ 13: రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు వంద మంది కార్యకర్తలు, యువకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించి, బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పార్టీ చేరిన కార్యకర్తలకు రసమయి సూచించారు.

**తిమ్మాపూర్‌లో..**

తిమ్మాపూర్, నవంబర్13: తిమ్మాపూర్ మండలంలోని కాంగ్రెస్, బీజేపీలకు భారీ షాక్ తగిలింది. పోరండ్ల, మహాత్మానగర్ గ్రామాలకు చెందిన సుమారు 200మంది కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఉదయం తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు మెచ్చే బీఆర్ఎస్‌లోకి వచ్చినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, రెడ్డి తిరుపతిరెడ్డి, జక్కని రవీందర్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జీవీఆర్ సమక్షంలో..**

మానకొండూర్, నవంబర్ 13: మండలంలోని కెల్లేడు అనుబంధ గ్రామమైన కందులపల్లెలోని వివిధ పార్టీలకు చెందిన యూత్ నాయకులు సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ ఎరుకొండ సంపత్‌గౌడ్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, నాయకులు పెండ్యాల సతీశ్, మాతంగి జనార్దన్, సాధినేని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్: బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



మానకొండూర్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన వివిధ పార్టీల యూత్ నాయకులు



మానకొండూర్: మాట్లాడుతున్న పోలాడి రామారావు

# వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే

- రైతు ప్రజాసంఘాల నాయకుడు పోలాడి రామారావు

మానకొండూర్, నవంబర్ 13: రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రైతు, ప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు విశ్వసించారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో రైతు, ప్రజాసంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ అన్నిరంగాల్లో విశేష ప్రగతి సాధించిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవార్డుల్లో 75 శాతానికి పైగా తెలంగాణకే లభించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాల అమలు, గృహ అవసరాలు, వ్యవసాయం, పరిశ్రమలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ నందించే ఏకైక రాష్ట్రం తెలంగాణానేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టుతో పుష్కలమైన జలవనరులు, వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరుగడంతో నేడు తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో దేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఉమ్మడి పాలనలో నాడు తెలంగాణలో కరువు కాటకాలతో ఊర్లకుఊర్లు బ్రతుకు దేరువు కోసం వలసలు వెళ్లిన రోజులు ఉన్నాయని, కాని నేడు అనేక రాష్ట్రాలనుంచి నిరుపేదలు జీవనోపాధి కోసం తెలంగాణకు వలస వస్తున్నారని గుర్తుచేశారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కులసంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ ఆనంద్, భీమ్ ఆర్మీ స్టేట్ చీఫ్‌సెక్రటరీ వాసాల శ్రీనివాస్, నాయకులు పిట్టల మధు, ఉండింటి శ్యాంసన్, ఉమ్మెంతల శ్యాంసుందర్‌రెడ్డి, తాటిపెల్లి రాజన్న, ఆలూరి ప్రసాద్‌రావు, అమీరుల్లాఖాన్, రమేశ్, వీణవంక తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గులాబీ శ్రేణుల ప్రచారం

- కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



గన్నేరువరం: కూనవానిపల్లిలో కరపత్రాలను పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాపూర్ రూరల్, నవంబర్13: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉదయం పోలంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఉల్లెంగుల ఏకానందం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ తిరుపతి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గన్నేరువరంలో..**

గన్నేరువరం,నవంబర్13: మండలంలోని బావూండ్ల పల్లి, కూనవానిపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తరపున నాయకులు,కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. చేసిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ పథకాలను వివరించి, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**శంకరపట్నంలో..**

శంకరపట్నం, నవంబర్ 13: మానకొండూర్ ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌నే గెలిపించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. సోమవారం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మానకొండూర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి రసమయితోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఓటర్లు తమ ఓటును కారు గుర్తుపై వేసి మరోసారి రసమయిని గెలిపించుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ అబ్జల్, నాయకులు రాజశేఖర్, సంతోష్‌రావు పాల్గొన్నారు.



శంకరపట్నం: ఎరడపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

# రసమయిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- విలేకరుల సమావేశంలో ఎస్‌యూ జేఏసీ ఫౌండర్ చైతన్య

తిమ్మాపూర్, నవంబర్ 13: తెలంగాణ ఉద్యమంలో లాఠీ దెబ్బలకు ఓర్చి, ధూంధాం స్థాపించి ఆటాపాటలతో ఢిల్లీని కదిలించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మూడోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు శాతవాహన యూనివర్సిటీ జేఏసీ ఫౌండర్, బీఆర్ఎస్ నాయకుడు చైతన్య విజ్ఞప్తి చేశారు. జేఏసీ నాయకులు, విద్యార్థులతో కలిసి తిమ్మాపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని రెండు దఫాల్లో ఎంతగానో అభివృద్ధి చేశారని, గ్రామాలను అద్భుతంగా తీర్చిదిద్దారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాకముందు నియోజకవర్గంలో భూములు బీడు వారి ఉండేవని, నేడు ప్రతి ఎకరం పచ్చనిపంటలతో కళకళలాడేలా కాళేశ్వరం నీటిని తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శనిగరం అరుణ్‌కుమార్, గడ్డమీద రాజశేఖర్, కుందేటి సత్యనారాయణ, రాకేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

మానకొండూర్, నవంబర్ 13: మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్‌మహంతి సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్తులు, రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్‌మార్చ్, రూట్‌మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రత భావాన్ని కలిగించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరుగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. మోడల్‌కోడ్ ఉల్లంఘనలపై దృష్టిపెట్టాలని, ఏమైనా గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్ర వివరాలను తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

గన్నేరువరం, నవంబర్ 13 : మండలంలోని జంగపల్లిలో ఇటీవల మాజీ ఎంపీటీసీ, ఆర్ఎంపీ జక్కని ఆంజనేయులు అనారోగ్యంతో మరణించగా, బాధిత కుటుంబ సభ్యులను పద్మశాలీ సంఘం నాయకులు, సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.రెండు వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు గుంటుక లింగయ్య, సంఘం గ్రామాధ్యక్షుడు గుంటుక శ్రీనివాసు, సభ్యులు రవి, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, రవి, జక్కని మురహరి తదితరులున్నారు.



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు